క్లుప్తంగా

అంగన్‌వాడీలో అన్నప్రాశన



సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగు గ్రామ పంచాయతీ పరిధిలోని వడ్డెర కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు గంగాజమున, ఆయమ్మ బాబాయి, చిన్నారుల తల్లులు, సిబ్బంది పాల్గొన్నారు.

కుల గణనపై విషప్రచారం తగదు



నిజామాబాద్ సిటీ: కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కులగణన సర్వేపై బీఆర్‌ఎస్, బీజేపీ విషప్రచారం చేయడం తగదని కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాజ నరేందర్‌గౌడ్ శనివారం పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు బీసీలను, దళితులను రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అణగదొక్కాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా వారికి అండగా నిలిచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసి వారికి రాజకీయ, ఆర్థిక, సామాజిక స్వేచ్ఛను కల్పిస్తుంటే విపక్షాలు జీర్ణించుకోలేక పోతున్నాయని మండిపడ్డారు.

ఎమ్మెల్సీగా అశోక్‌కుమార్‌ను గెలిపించాలి



నిజామాబాద్‌అర్బన్: ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఉద్యమ నాయకుడు అశోక్ కుమార్‌ను గెలిపించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి కరీంనగర్, మెదక్ నిజామాబాద్, ఆదిలాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గ నుంచి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న అశోక్ కుమార్‌ను గెలిపిస్తే విద్యా వ్యవస్థ ఎంతో బాగుపడుతుందని పేర్కొన్నారు. అశోక్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. సమావేశంలో విజయ్ కుమార్, రమేశ్, గంగాధర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవోకు సన్మానం



జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈవో శ్రీనివాస్‌ను ఉపాధ్యాయులు శనివారం ఘనంగా సన్మానించారు. మండలంలో అపార్ ఐడీ జనరేషన్ 67 శాతం పూర్తి చేసిన శ్రీనివాస్‌ను ఇటీవల కలెక్టర్ ప్రశంసించి సన్మానించారు. దీంతో తొర్లికొండలో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎంఈవోను ఉపాధ్యాయులు, పీఆర్టీయూ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు గోపి, రవిన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కళాకారుల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

డొంకేశ్వర్: తెలంగాణ సాంస్కృతిక కళా సంస్థ 12వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 11న నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి నిజామాబాద్ జిల్లా కళాకారులు తరలిరావాలని టీఎస్‌కేఎస్ జిల్లా అధ్యక్షుడు పొగరి సంజీవ్ పిలుపునిచ్చారు. కార్యక్రమానికి వివిధ శాఖల మంత్రులతో పాటు సాంస్కృతిక శాఖ చైర్మన్ వెన్నెల గద్దర్ ముఖ్య అతిథిగా పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. కూచిపూడి, ఒగ్గుడోలు, దీంసా, గుస్సాడి నృత్యాలతో పాటు ప్రాచీన కళలైన చిందు, యక్షగానం కళారూపాలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. జిల్లా నుంచి ఔత్సాహిక కళాకారులు పాల్గొని ప్రదర్శనలు ఇచ్చి జిల్లా ఖ్యాతిని చాటాలన్నారు. పాల్గొన్న కళాకారులకు అవార్డు ప్రధానోత్సవం ఉంటుందని అన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

రెంజల్: బాలికలు వ్యక్తిగత శుభ్రత పాటించాలని ఆర్‌బీఎస్‌కే(రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం) అధికారి విజయ్ భాస్కర్ పేర్కొన్నారు. రెంజల్‌లో ని కేజీబీవీలో శనివారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పాఠ శాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థినులకు పలు సూచనలు, సలహాలు అందించారు. చర్మ వ్యాధుల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పిల్లల ఆరోగ్య రికార్డులను ప రిశీలించారు. కేజీబీవీ నిర్వాహకురాలు శ్యామల, సిబ్బంది స్రవంతి, స్వరూప, రూప, శ్రీలత పాల్గొన్నారు.

ప్రమాదకరంగా రహదారులు

- ఆందోళనలో వాహనదారులు
- స్పీడ్ బ్రేకర్లు, లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని డిమాండ్
- పట్టించుకోని అధికారులు



ఘటనా స్థలంలో ఇద్దరి మృతదేహాలు (ఫైల్)



గుండారం నుంచి జన్నేపల్లి వెళ్లే రోడ్డు

నిజామాబాద్ రూరల్: మండలంలోని గుండారం నుంచి జన్నేపల్లి వెళ్లే రహదారి ప్రమాదకరంగా మారింది. దీంతో ఈ రోడ్డు గుండా ప్రయాణించాలంటేనే వాహనదారులు జంకుతున్నారు. గడిచిన ఐదు నెలల్లో ఈ రోడ్డు గుండా జరిగిన ప్రమాదాల్లో నలుగురు మృతి చెందారు. ఈ రోడ్డుకు ఇరువైపులా లైటింగ్, స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతోనే తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వీటిని ఏర్పాటు చేయాలని కొంత కాలంగా స్థానికులు పలుమార్లు అధికారులు, పాలకులకు విన్నవించినా పట్టించుకోవడం లేదనో వాదనలు వినిపిస్తున్నాయి. రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో వాహనదారులు ఇష్టారీతిన ప్రయాణం కొనసాగిస్తున్నారు. స్పీడ్‌గా వెళ్తున్న క్రమంలో ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు వాహన నియంత్రణ కోల్పోయి సడెన్ బ్రేక్ వేస్తున్నారు. దీంతో వారు కింద పడడం లేదా ముందున్న వాహనాలను ఢీకొనడం వల్ల ప్రాణాలను కోల్పోతున్నారు.

ఇదీ పరిస్థితి..

కాలూర్, ఖానాపూర్, గుండారం, శ్రీనగర్, ఆకుల కొండూర్, శ్రీనగర్, తిర్మన్‌పల్లి, పాల్దా, జన్నేపల్లి గ్రామం వరకు ఉన్న రోడ్డుపై ఎక్కడో ఒక్కచోట స్పీడ్ బ్రేకర్స్ ఉన్నాయి. మిగతా ప్రాంతాల్లో రోడ్డు విశాలంగా ఉండడటంతో పలువురు వాహనదారులు ప్రమాదకరంగా నడుపుతున్నారు. రాత్రి సమయాల్లో ఈ రోడ్ల గుండా లైట్ సౌకర్యం లేదు. దీంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో ఈ రోడ్డు గుండా ప్రయాణించాలంటేనే పలువురు జంకుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ రోడ్డు గుండా స్పీడ్ బ్రేకర్లు, లైటింగ్ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వాహనదారుల వేగానికి కళ్లెం వేయాలి

జిల్లా కేంద్రం నుంచి బోధన్ వైపు వెళ్తున్న క్రమంలో సారంగాపూర్ రాక ముందు గుండారం, శ్రీనగర్, ఆకుల కొండూర్, తిర్మన్‌పల్లి, పాల్దా, జన్నేపల్లి గ్రామాలకు వెళ్లే ఎక్స్ రోడ్డు నుంచి రహదారికి స్పీడ్ బ్రేకర్లు లేవు. దీంతో వాహనదారులు స్పీడ్‌గా నడిపిస్తున్నారు. ప్రమాదం సంభవించినప్పుడు ప్రమాదలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి వాహదారుల వేగానికి కళ్లెం వేయాలి.

సూచికలు ఏర్పాటు చేయాలి



గుండారం నుంచి జన్నేపల్లి రోడ్డు వరకు స్పీడ్ బ్రేకర్లు లేవు. ఈ రహదారుల గుండా లైటింగ్ సౌకర్యం కూడా సరిగా లేదు. అధికారులు ఈ దారుల గుండా దృష్టి సారించాలి. ప్రమాద సూచికలను ఏర్పాటు చేయాలి. వాహనదారులు స్పీడ్‌గా వెళ్లి ప్రమాదాలకు గురికావొద్దు.

– కొర్వ గంగాధర్, కాంగ్రెస్ నాయకుడు, ఖానాపూర్

నెమ్మదిగా వెళ్లాలి



గుండా నుంచి జన్నేపల్లి రోడ్డు గుండా ప్రయాణించే వారు నెమ్మదిగా వెళ్లాలి. ఈ ప్రాంతాల్లో ఇప్పటి వరకు నలుగురు మృతి చెందాడు. జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలు చోటు చేసుకోవు. అధికారులు సైతం రోడ్లపై స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలి.

– శంకర్, మాజీ ఉపసర్పంచ్, గుండారం

బీజేపీ నాయకుల సంబురాలు



ఇందల్వాయిలో సంబురాలు నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు



ధర్పల్లిలో..



జక్రాన్‌పల్లిలో..

ధర్పల్లి/ ఇందల్వాయి/ జక్రాన్‌పల్లి: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడంతో రూరల్ నియోజవర్గంలోని పలు మండలాల్లో బీజేపీ నాయకులు శనివారం సంబురాలు నిర్వహించారు. పటాకులు కాల్చి స్వీట్లు పంచి పెట్టారు. ధర్పల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మహిపాల్‌యాదవ్, కర్క గంగారెడ్డి, ఎన్ వెంకన్న, చిలుక మహేశ్, సంబేటి గంగారా,ం మల్లయ్య, తాళ్ల రాము, లావుడ్య శ్రీనివాస్, శ్రీకాంత్, చిలుక నరేశ్, తెడ్డు శంకర్, చెలిమెల భూమన్న, చెలిమెల రాజేశ్వర్, అమ్రునాయక్, డొక్కా అశోక్, తిరుపతి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఇందల్వాయిలో బీజేపీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, చిన్ను, నాయిడి రాజన్న, మోహన్ రెడ్డి, జగత్‌సింగ్, శ్రావణ్, మిద్దె శ్రీకాంత్, విష్ణు తదితరులు పాల్గొన్నారు. జక్రాన్‌పల్లిలో బీజేపీ మండల అధ్యక్షుడు కన్నెపల్లి ప్రసాద్, తిరుపతి రెడ్డి, కార్తీక్, గంగారెడ్డి, వేణు, కుంట శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో వీడ్కోలు సంబురాలు



పాఠశాలలో డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

సిరికొండ: మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో వీడ్కోలు కార్యక్రమం శనివారం నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులకు తొమ్మిదో తరగతి విద్యార్థులు, కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు పలికారు. విద్యార్థులు నృత్యాలతో హోరెత్తించారు. ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెనుకబడిన గ్రామాలను దత్తత తీసుకోవాలి

పెర్కిట్: ఆర్మూర్ మండలం చేపూర్ క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ శంకర్ చటర్జీ హాజరై మాట్లాడారు. అంతర్జాతీయ సంస్థల్లో స్థిరపడ్డ క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థులు వెనుకబడిన గ్రామాలను దత్తత తీసుకుని అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అలాగే కళాశాలకు గొప్ప పేరు తీసుకు రావాలన్నారు. కార్యక్రమంలో గరిగిపాటి శ్రీనివాస్, రామ సావిత్రి, సౌమిత్రి లక్ష్మణాచార్య, ప్రిన్సిపాల్ ఆర్‌కే పాండే, కళాశాల యాజమాన్యం అల్జాపూర్ శ్రీనివాస్, ఎ దేవేందర్, ఎ గంగాధర్, ఎ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

బోధన్: సాలూర మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం బాలిక సాధికారిత కార్యక్రమంలో భాగంగా ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సాలూర గ్రామానికి చెందిన శ్రీ రామ గ్రామీణ బ్యాంక్ శంకరంపేట్ బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ మైదపు భూమయ్య కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. సైబర్ నేరాలు, ఆర్థిక క్రమశిక్షణ, బాలికల పొదుపు అంశాలను వివరించారు. కార్యక్రమంలో ఎంఈవో రాజీ మంజుషా, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, విజయలక్ష్మి, శోభారాణి, అరుణ్‌కుమార్, విఠల్ కాంబ్లె, లక్ష్మి, అంజన, వనజ, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ఆలయంలో అన్నదానం



నిజామాబాద్ రూరల్: ఆర్యనగర్‌లోని శ్రీ అభయ వీర హనుమాన్ ఆలయంలో శనివారం అక్షర భారతి పాఠశాల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు దాసరి రమేశ్, దాసరి రవీందర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజమౌళి గుప్తా, హనుమాన్లు, సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామాలయంలో..



సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగు చౌరస్తా వద్ద గల రామాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద భక్తుల కోసం ప్రతి శనివారం అన్నదానం చేపడుతున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. అన్నదాన నిర్వహణకు భక్తులు తమకు తోచినంత వితరణ చేయవచ్చని వారు తెలిపారు.

కొనసాగుతున్న వెంకన్న ఆలయ ఉత్సవాలు



సిరికొండ: మండలంలోని తూంపల్లి అడవుల్లో కొలువైన ఎదురుకొండ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం ఆలయంలో పురోహితులు కందాళై విజయ్‌కుమార్‌చార్యులు, గోపన్న ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిత్య హోమం, బలిప్రదానం, పల్లకీ సేవ, ఆలయ ప్రదక్షిణ తదితర కార్యక్రమాలు జరిపించారు. గ్రామాభివృద్ధి కమిటీ, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న అన్వేష్‌రెడ్డి

వేల్పూర్: విత్తనోత్పత్తి సంస్థలు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకెట అన్వేష్ రెడ్డి పేర్కొన్నారు. వేల్పూర్ క్రాస్‌రోడ్డు వద్ద విత్తన ధ్రువీకరణ కార్యాలయ ఆవరణలో శనివారం సేంద్రియ ధ్రువీకరణపై రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే లక్ష్యంతో సంస్థ పనిచేస్తోందన్నారు. శాస్త్రవేత్తలు, విత్తన ధ్రువీకరణ అధికారులు, విత్తనాభివృద్ధి సంస్థ అధికారులు వివిధ పంటల్లో విత్తనోత్పత్తిలో పాటించాల్సిన మెలకువల గురించి వివరించారు. కార్యక్రమంలో విత్తన ధ్రువీకరణ అథారిటీ డైరెక్టర్ కేశవులు, రొక్కం మురళి, సంజీవరెడ్డి, రాజేందర్‌రెడ్డి, విజయ్‌కుమార్, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఫీజు బకాయిలు విడుదల చేయాలి



సీఎం, రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న విద్యార్థులు

తెయూ(డిచ్‌పల్లి): పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఆర్ విఘ్నేశ్ డిమాండ్ చేశారు. శనివారం తెయూ ఎస్‌ఎఫ్‌ఐ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిను విడుదల చేయక పోవడం దారుణమన్నారు. దీంతో విద్యార్థులతో పాటు ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో తెయూ అభివృద్ధికి రూ.500 కోట్లు కేటాయించాలని, క్యాంపస్‌లో ఇంజినీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్, శివ, పృథ్వీ, సంతోష్, నిరంజన్, నాగేంద్ర, స్వామి, జీసాన్, చరణ్, సాగర్, చక్రి, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



ధర్పల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. చిన్న పిల్లల వైద్యులు శివశంకర్, జనరల్ మెడిసిన్ చంద్రశేఖర్ వైద్య శిబిరంలో పాల్గొని 169 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. శిబిరాన్ని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజు, ఎన్‌హెచ్‌ఎం ప్రోగ్రామ్ ఆఫీసర్ విశాల రాణి పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రతి నెల రెండో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో వైద్యులు మౌనిక, నర్సింగ్ ఆఫీసర్ శ్రీదేవి, సిబ్బంది కృష్ణ, మురళి, సంతోష్, సురేశ్, లింగం, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా రంగానికి నిధులు కేటాయించాలి



నిజామాబాద్‌అర్బన్: విద్యారంగానికి బడ్జెట్‌లో 20శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ విద్యా పరిరక్షణ కమిటీ సభ్యులు శనివారం ఎన్టీఆర్ చౌరస్తా వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాయకుడు శంతన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు అన్ని రంగాలతో పాటు విద్యా రంగాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎక్కువ నిధులు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సురేశ్, ఓమాజీ, అరవింద్, కె రమేశ్, వెంకన్న, గంగన్న, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జాంబోరీలో ప్రతిభ చాటిన విద్యార్థులు



సిరికొండ : మండలంలోని సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థులు తమిళనాడులో జరిగిన భారత్ స్కౌట్స్ గైడ్స్ జాతీయ జాంబోరీలో ప్రతిభ కనబర్చినట్టు ప్రిన్సిపాల్ రావుట్ల నర్సయ్య శనివారం తెలిపారు. ఈమేరకు వారు గ్రేడ్ ఏ సాధించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రం తరపున ఏడుగురు విద్యార్థులు స్కౌట్స్ డి శ్రీనాథ్, పి యశ్వంత్, ఎ శ్రీకాంత్, జి అద్వైత్, గైడ్స్ బి భవ్యశ్రీ, సీహెచ్ కృతిక, డి శ్రీజ, పి నవ్యశ్రీలు జాంబోరీలో పాల్గొన్నారు. కలర్ పార్టీ, మార్చ్ ఫాస్ట్, క్యాంప్ క్రాఫ్ట్, అడ్వెంచర్ యాక్టివిటీస్, జానపద నృత్యం, స్కిలోరమ, స్థానిక సంప్రదాయాల ప్రదర్శనలలో తమ నైపుణ్యం ప్రదర్శించి ఉత్తమ గ్రేడ్ పాయింట్లు సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు. జాంబోరీలో రాష్ట్ర ప్రతినిధి కాయిత సాల్మన్, గైడ్ కెప్టెన్ యస్ వనిత పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	87,100	వెండి(కిలో)	99,500
22 క్యారెట్స్	80,382	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	80	పచ్చిమిర్చి	40	60
జీరకాయ	50	90	దోసకాయ	30	50
దొండకాయ	35	50	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	40	60	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	10	20	కరివేపాకు	60	100
మెంతికూర	15	30	చామగడ్డ	40	80
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	80
పుదీనా	40	80	చిక్కుడుకాయ	30	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 తండేల్(తెలుగు)-11.00 1.45 4.40 7.35 10.30
- స్క్రీన్-2 సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-1.30, 7.30
- స్క్రీన్-3 పట్టుదల(తెలుగు)-11.00,1.40, 4.30, 7.20, 10.10

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)- 10.30, 1.30, 4.30, 7.30, 10.30
- స్క్రీన్-2 పట్టుదల(తెలుగు)-10.05,1.15, 4.25,7.35,10.45
- స్క్రీన్-3 స్కై ఫోర్స్(హిందీ)-10.15, డాకు మహారాజ(తెలుగు)-1.00, 7.20, దేవా(హిందీ)-4.05, 10.25
- స్క్రీన్ -4 దేవా(హిందీ)-10.00, 7.10, స్కై ఫోర్స్(హిందీ)-1.15, 10.25, మదగజరాజ(తెలుగు)-4.00

- లలితామహల్ తండేల్(తెలుగు)
- దేవి పట్టుదల (తెలుగు)
- నటరాజ్ బాదాస్ రవికుమార్(హిందీ)-
- విజయ్ సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)